# 23rd Foundation Day Celebrations at Dravidian University

## ఘనంగా ద్రావిడ విశ్వవిద్యాలయ 23వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**తేది:20.10.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం 23వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత కోవిడ్–19 వ్యాప్తి దృష్ట్యా ఈ సారి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. మంగళవారం ఉదయం వర్సిటీలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీలలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సరస్వతిదేవి విగ్రహం, మహాత్మా గాంధీ విగ్రహం, శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలకు పూలమాలలు వేశారు. నూతన అకడమిక్ భవనంలో ఆన్‌లైన్ ద్వారా వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ **ఆచార్య టి.అనురాధ** మాట్లాడుతూ... ప్రొఫెసర్ వి.ఐ.సుబ్రమణ్యం ప్రోఛాన్సలర్ ద్రావిడ విశ్వవిద్యాలయం, శ్రీ కాశీపాండియన్, శ్రీ ఎస్.చెల్లప్ప గారు ఈ విశ్వవిద్యాలయ రూపుదాల్చడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. ఈ 23 సంవత్సరాల ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రగతిలో ఎందరో రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, అఖిల భారత సర్వీసుల అధికారుల పాత్ర ఉందన్నారు. ఈ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మనమందరం మరింత నిబద్ధతతో కూడిన సేవలను ద్రావిడ విశ్వవిద్యాలయానికి అందించాలని ప్రతిజ్ఞ పూనాలన్నారు.

వర్సిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ **ఆచార్య ఎన్.సుశీల** మాట్లాడుతూ... డా.ఎన్.టి.రామారావు గారి చొరవతో స్థాపించబడిన ఈ విశ్వవిద్యాలయం ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. రూసా ద్వారా విడుదలైన రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

ఆన్‌లైన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ వైస్–ఛాన్సలర్ **డా.ఎస్.చెల్లప్ప** ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ద్రావిడ విశ్వవిద్యాలయ స్థాపనలో ప్రభుత్వ తోడ్పాటు మరియు తన వంతు కృషి ఎంతో ఉందన్నారు. ఈ మూడు రాష్ట్రాల కలయిక అయిన కుప్పం ప్రాంతంలో ద్రావిడ విశ్వవిద్యాలయం స్థాపించడం ద్రావిడ భాషల అభివృద్ధికి శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమానికి తాను స్వయంగా హాజరు కావాలనుకున్నా... కోవిడ్ పరిణామాల దృష్ట్యా ఆన్‌లైన్ ద్వారా మిమ్మల్నందర్నీ కలుసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

అనంతరం ఆన్‌లైన్ ద్వారా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి **ఆచార్య గారపాటి ఉమా మహేశ్వరరావు** వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా "ద్రావిడియన్ లోన్‌వర్డ్స్ ఇన్ ఓల్డ్ ఇండో ఆర్యన్: ఎ కేస్ ఫర్ తెలుగు యాజ్ సోర్స్" అన్న అంశంపై సందేశాన్నిస్తూ... ప్రాచీన ఇండోఆర్యన్ భాషలైన సంస్కృతం, వైదిక సంస్కృతం ప్రాచీన తెలుగు పదాలను అరువు తీసుకున్నాయని అన్నారు. మేజర్ ఇండో ఆర్యన్ భాషలంటే హిందీ, బెంగాలీ, ఒరియా, మరాఠీలని ఇవి మన ద్రావిడ భాషలను అరువు తీసుకున్నాయని తెలిపారు. చేను, కలప, గుండ్రాయి వంటి పదాలు తెలుగు నుండి ఇండో ఆర్యన్ భాషకు వెళ్ళిందని అన్నారు. ఈ ఉపన్యాసం ద్వారా తెలుగు భాష చాలా ప్రాచీన భాషగా గుర్తింపు పొంది చాలా పదాలు తెలుగు నుంచి ఇతర ఇండో ఆర్యన్ భాషలకు అరువుగా వెళ్ళాయని స్పష్టం చేశారు.

ఈ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ముగ్గురు విదేశీ విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో డీన్ ఆచార్య నారాయణప్ప, ఆంగ్లశాఖాధిపతి ఆచార్య రాజేంద్రప్రసాద్, లింగ్విస్టిక్స్ విభాగం ఆచార్య అంబేద్కర్, డా.కేశవమూర్తి, డా.శ్రీకుమార్, డా.ప్రసాద్‌నాయక్, వర్సిటీ వెబ్‌సైట్ ఆఫీసర్ డా.రాజేశ్వరరెడ్డి, డా.దుర్గాప్రవీణ్, ఆచార్య ఎమ్.ఎన్.వెంకటేశ, వర్సిటీ ఈఈ భాస్కర్, డిఈఈ కె. అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొనగా వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు గూగుల్ మీట్ మరియు యుట్యూబ్ లైవ్ ద్వారా పాల్గొన్నారు.








Satyamēva Jayatē




Students cordially invite you for the
FOUNDATION DAY CELEBRATIONS
20th October, 2020 at 11.00 A.M. through online
Special Invitee
Chellappa, IAS (Retd.)
& Former Vice-Chancellor, Dravidian University
Chief Guest
Prof. T. Anuradha
Vice-Chancellor i/c
Dravidian University, Kuppam
Foundation Day Lecture by
Prof. Garapati Uma Maheshwar Rao
President
f. D. Srinivas Kumar
Dean, Academic Affairs, Dravidian University
Prof. N. Susheela
Registrar i/c


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam -517426, A.P
The Members of the Executive Council, Teaching & Non-Teaching Staff,
Research Scholars & Students cordially invite you for the
23rd FOUNDATION DAY CELEBRATIONS
on 20th October, 2020 at 11.00 A.M. through online
Chief Guest
Prof. T. Anuradha
Foundation Day Lecture by
Prof. Garapati Uma Maheshwar Rao
Centre for Applied Linguistics and
University of Hyderabad


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam -517426, A.P
The Members of the Executive Council, Teaching & Non-Teaching Staff,
Research Scholars & Students cordially invite you for the
23rd FOUNDATION DAY CELEBRATIONS
on 20th October, 2020 at 11.00 A.M. through online
Chief Guest
Prof. T. Anuradha
Vice-Chancellor i/c,
Foundation Day Lecture by
Prof. Garapati Uma Maheshwar Rao
Registrar i/c


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam -517426, A.P
The Members of the Executive Council, Teaching & Non-Teaching Staff,
Research Scholars & Students cordially invite you for the
23rd FOUNDATION DAY CELEBRATIONS
Chief Guest
Vice-Chancellor i/c,
Foundation Day Lecture by
Prof. Garapati Uma Maheshwar Rao